

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 18 ఏప్రిల్ 2024



# జగన్ పాలన మీద ప్రజలకు కడుపు మండుతోంది



* రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన ఆయన వైఖరి మీద ప్రజలు ఆగ్రహంతో రగలిపోతున్నారు
* దేశ రాజకీయాల్లో జగన్ లాంటి నాయకులు చీడ పురుగులు
* ఇంతలా దిగజారి మాట్లాడిన ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు
* వైసీపీకి వై నాట్ 15 సీట్లే గతి
* జాతీయ సర్వేలన్నీ కూటమి విజయాన్ని నిర్ధరించాయి
* అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మంచి చర్చను ప్రజలు చూస్తారు
* మచిలీపట్నం వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'చిన్న రాయి తగిలితేనే.. కడుపు మండదా అని జగన్ మాట్లాడుతున్నాడు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎంత కడుపు మండుతుందో జగన్ తెలుసుకోవాలి. పోలవరం పూర్తి చేయనందుకు ప్రజల కడుపుమండుతోంది... రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకు కడుపు మండుతోంది... దళిత డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసినందుకు దళితుల కడుపు మండుతోంది... 30 వేల మంది మహిళలు అదృశ్యమైతే పట్టించుకోనందుకు రాష్ట్రానికి కడుపు మండుతోంది.. అంగన్వాడీలను కాళ్లతో తన్ని అక్రమంగా అరెస్టు చేసినందుకు కడుపు మండుతోంది... అంబేద్కర్ విదేశీ విద్యానిధి తొలగించినందుకు కడుపు మండుతోంది... రాష్ట్రంలో అన్ని వర్గాలకు జగన్ మీద కడుపు మండుతోంది. అది రాబోయే ఎన్నికల్లో జగన్ పరాజయాన్ని లిఖించే బడభాగ్నిగా మారుతుంద'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. బుధవారం మచిలీపట్నంలో జరిగిన వారాహి విజయభేరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "జగన్ పదే పదే వైనాట్ 175 అంటున్నాడు. ఇప్పుడు పరిస్థితిని చూస్తే, ప్రజల ఆగ్రహాన్ని పరిశీలిస్తే, జాతీయ మీడియా సర్వే లెక్కలు చెబుతున్న దాని ప్రకారం జగన్ కు వై నాట్ 15 వస్తాయని అర్ధమవుతుంది. జగన్ చేసిన పాలనకు 15 సీట్లు చాలా ఎక్కువ. జగన్ పాలన మీద ప్రజలంతా లోతుగా అధ్యయనం చేసి చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. జగన్ లాంటి వ్యక్తుల పాలనలో రాష్ట్రం ఎంత వెనక్కి వెళ్లిందో వారు తెలుసుకోవాలి. దేశ రాజకీయాల్లో జగన్ లాంటి చీడ పురుగులు ఉండకూడదు. ఇంతమంది భవిష్యత్తును ఒక వ్యక్తి ఎలా నాశనం చేస్తున్నాడో ప్రజలు పూర్తి స్థాయిలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. వచ్చే ఎన్నికల్లో దీన్ని ఓటుగా మలచి జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

* ఇంత దిగజారి మాట్లాడిన ముఖ్యమంత్రి ఎవరూ ఉండరు

నేను ఏనాడూ జగన్ గారి సతీమణి గురించిగాని... వారి కుటుంబ సభ్యుల గురించిగానీ మాట్లాడలేదు. ఈ ముఖ్యమంత్రి మాత్రం ఇష్టానుసారం దిగజారి మాట్లాడుతున్నాడు. వ్యక్తిగత విషయాలను ప్రజా వేదికల్లో మాట్లాడుతూ మరింత దిగజారిపోతున్నాడు. పెళ్లాం అనే మాటను ఎవరూ.. ఎప్పుడు ఇతరుల భార్యలను ప్రస్తావిస్తూ ఉపయోగించరు. కానీ ముఖ్యమంత్రి మాత్రం పదే పదే అదే మాటను వాడుతూ ఏం మాట్లాడుతున్నాడో కూడా అదుపు లేకుండా మాట్లాడుతున్నాడు. సొంత చెల్లి జీవితాన్ని రోడ్డు మీదకు నెట్టేవాడు... ఆమెను గోడకు కొట్టేవాడు ఇంతకన్నా ఏం మాట్లాడగలడు. వ్యక్తిగత విషయాలు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి ప్రజల ముందు మరింత చులకన అవుతున్నాడు. చంద్రబాబు కూడా జగన్ లా పాలించి ఉంటే అసలు అన్ని రోజులు జగన్ రోడ్లపై తిరిగేవాడా..? అధికారంలోకి వచ్చేవాడా..? ప్రజలు ఆలోచించాలి. నేను కూడా పాలసీపరంగా చంద్రబాబు గారితో విబేధించినా ఏనాడు వ్యక్తిగతంగా ఆయన నన్ను దూషించలేదు. ప్రజాస్వామ్యయుతంగానే ప్రవర్తించారు.

* జగన్ మీద దాడులు చేయడానికి మేము ఆయనలా క్రిమినల్ కాదు

సొంత బాబాయిని గొడ్డలితో నరికి చంపేసే వాళ్లకు వత్తాసు పలికే వ్యక్తి ఢిల్లీ వెళ్లి కేంద్రం మెడలు వంచుతానంటే ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. ఇలాంటి వ్యక్తి గత ఎన్నికల్లో కేంద్రం మెడలు వంచి మరీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని ప్రజలను నమ్మించాడు. చివరకు బాబాయిని చంపిన వారిని వెనకేసుకొచ్చాడు. జగన్ మీద మేము రాళ్ల దాడులు చేశామని చెబుతున్నాడు. ఈయనపై దాడులు చేసేంత సమయం మాకెవ్వరికీ లేదు. ఆయనలా క్రిమినల్ ఆలోచనలు మాకు లేవు. వంట చేస్తున్నప్పుడు చిన్న నూనె చుక్క ఒంటి మీద పడితేనే ఎంతో బాధ కలుగుతుంది. అలాంటిది 15 ఏళ్ల బాలుడ్ని పెట్రోల్ పోసి తగలబెట్టినప్పుడు ... ఆ బాలుడికి ఎంత వేదన కలిగిందో తలుచుకుంటేనే బాధ కలుగుతుంది. అలాంటి సమయంలో కూడా కనీసం స్పందించని ఈ ముఖ్యమంత్రి చిన్న రాయి ఘటనకు మమ్మల్ని అందరినీ విమర్శిస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడు. పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కోసం కనీసం ప్లకార్డు కూడా పట్టుకోలేని వ్యక్తి .. ఈ రాష్ట్రానికి ఏమీ చేయడలేదని ప్రజలు గుర్తించుకోవాలి.

* చిత్ర పరిశ్రమను ఎవరూ రాజకీయంగా వేధించలేదు

చిత్ర పరిశ్రమ మొదలైన దగ్గర నుంచి ఎవరైనా సరే దానిని ప్రోత్సాహించారు తప్పితే చిత్ర పరిశ్రమను రాజకీయంగా ఎవరూ వేధించింది లేదు. జగన్ ప్రభుత్వంలో చిత్ర పరిశ్రమ రకరకాల రాజకీయ వేధింపులు ఎదుర్కొంది. స్వశక్తితో ఎదిగిన ఎందరో నటులు వ్యక్తిగతంగా జగన్ గారిని కలిసినా ఫలితం లేకపోయింది. ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన హక్కులు ఉంటాయి. చిత్ర పరిశ్రమ వారికి కూడా ఈ హక్కులు వర్తిస్తాయి. గొప్ప వ్యక్తులు రాసిన రాజ్యాంగం మనందరికీ శ్రీరామ రక్ష. దాని నీడలో భయం లేకుండా యువత పోరాడాలి. నేను ధైర్యంగా ఉన్నాను. ఓ మధ్య తరగతి ఉద్యోగి కొడుకుగా ఈ దాష్టిక పాలన మీద పోరాడుతున్నాను. యువత కూడా భయాన్ని వీడి ముందుకు రావాల్సిన అవసరం ఉంది. బందరు ఆకు రౌడీలకు భయపడాల్సిన అవసరం ఏమీ లేదు. ఇలాంటి ఆకు రౌడీలు యువసైన్యం మూకుమ్మడిగా వస్తే తట్టుకోలేరు.

* అసెంబ్లీలో సహేతుక చర్చ జరిగేలా చూస్తాం

వైసీపీ పాలనలో అసెంబ్లీ అంటే బూతులు... ఒకరిపై అరుపులు, రన్నింగ్ కామెంట్రీ, అనవసర విమర్శలు మాత్రమే తెలుసు. ప్రజా సమస్యల మీద పూర్తిస్థాయి సహేతుకమైన చర్చ సాగితే ఎలా ఉంటుందో కూటమి ప్రభుత్వంలో చూస్తారు. ప్రజల సమస్యలు గుర్తెరిగే ప్రజాప్రతినిధుల సమూహం సమస్యలపై నిజాయతీగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటే ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. బూతులు తిట్టేవారు ప్రజల కోసం ఏం ఆలోచిస్తారు...? అసెంబ్లీలో ఆరోగ్యవంతమైన చర్చలు ఉంటాయని హామీ ఇస్తున్నాను. రాబోయే ఎన్నికల్లో ఓటు చీలకూడదని నేను పిలుపు ఇచ్చింది రాష్ట్ర భవిష్యత్తు కోసం అని ప్రజలు గుర్తించారు.



* అతని కొడుకు దిగి వచ్చాడా..?

రాష్ట్రంలోని యువతకు బందరు ఎమ్మెల్యే కొడుకుకి ఏంటి తేడా..? అతనికున్న అదనపు అర్హతలు ఏంటి..? ఆయనేమైనా పైనుంచి దిగివచ్చాడా..? ఇది ప్రజాస్వామ్యామా లేక రాచరికమా..? మీ రక్తం ఏమైనా నీలి రంగులో పారుతోందా..? జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ఎంతో ప్రయత్నిస్తుంటాడు. స్థానిక ఎమ్మెల్యేతో నన్ను బూతులు తిట్టిస్తుంటాడు. మేము మేము కాపులం అంటూ ఇష్టానుసారం తిడతాడు. ఎందుకు ఈ బలుపు..? జగన్ కు ఊడిగం చేసి కుక్క పిల్లలా ఉండాలంటే ఉండొచ్చు. అంతే కానీ కులం పేరు తీసుకొచ్చి ఇష్టానుసారం మాట్లాడితే జాగ్రత్త. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు. మర్యాద ఇచ్చినప్పుడు దానిని నిలబెట్టుకో... పిచ్చివాగుడు వాగడం మానేయ్... నాతో గొడవ పెట్టుకుంటే అది చచ్చే వరకు అన్నది గుర్తు పెట్టుకో. చంద్రబాబు హయంలో పెద్దిరెడ్డి మీద ద్వేషం పెంచుకుంటే వాళ్లు రాష్ట్రంలో తిరిగేవాళ్లా..? వాళ్ల ప్రాంతంలోకి ఇతరులు రాకూడదని హుకుం జారీ చేస్తారు. వాళ్లు మాత్రం రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి దోచుకోవచ్చు. అన్యాయం మీద సామాన్యుడు గుండె పగిలి తిరగబడితే ఎలా ఉంటుందో చూపిస్తా. 2047కు భారత్ సూపర్ పవర్ గా ఎదగాలని ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆకాంక్షిస్తున్నారు. దీనికోసం యువశక్తిని రాష్ట్రం నుంచి సన్నద్ధం చేయాలి. అత్యంత నైపుణ్యవంతమైన యువత దేశానికి అవసరం . రాష్ట్రం నుంచి అలాంటి యువత తయారు కావాలి. దీని కోసం కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక సర్వే చేసి తీసుకోవాల్సిన భవిష్యత్తు చర్యలు ప్రణాళిక ప్రకారం అమలు చేస్తాం. వచ్చే ఎన్నికల్లో ఓటు రాష్ట్ర భవిష్యత్తు కోసం అని అందరు గుర్తుంచుకోవాలి. ఎంపీగా శ్రీ బాలశౌరి, ఎమ్మెల్యేగా శ్రీ కొల్లు రవీంద్రను గెలిపించాల"ని కోరారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 18 ఏప్రిల్ 2024




# సైకో జగన్ జిల్లాకో సైకోని తయారు చేశాడు



* ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలనే కూటమి కట్టాం
* మమ్మల్ని ఆశీర్వదించే బాధ్యత మీది.. మీ అభివృద్ధి బాధ్యత మాది
* మచిలీపట్నం వారాహి విజయభేరి సభలో టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు

శతఘ్ని న్యూస్: 'సైకో జగన్ ఒక్కో జిల్లాకి ఒక్కో సైకోని తయారు చేశాడు. మమ్మల్ని మానసికంగా దెబ్బ తీయాలని చూస్తున్నాడు. కృష్ణా జిల్లాలో ఇద్దరు నానిలు మంత్రులుగా పదవులు వెలగబెట్టారు. ఒకరు బూతుల నాని, ఇంకొకరు నీతుల నాని. బందరులో ఉన్న నీతుల నాని మాట్లాడితే చెప్పులు చూపుతూ కథలు చెబుతాడు. ఆ కథలు చెప్పే ముందు బందరుకు ఏం చేశావో చెప్పే ధైర్యం ఉందా?' అని టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రశ్నించారు. జగన్ నీకు మంత్రి పదవి ఇచ్చింది శ్రీ పవన్ కళ్యాణ్ గారిని, నన్ను తిట్టడానికా అని నిలదీశారు. బుల్లెట్లకే భయపడని మేము వీళ్లకు భయపడతామా? అన్నారు. బందరు అభివృద్ధి కోసం ఎన్ని నిధులు తెచ్చావంటే సమాధానం చెప్పలేని నీతుల నాని మాటలకు విలువెక్కడుందన్నారు. బుధవారం రాత్రి మచిలీపట్నం లో జరిగిన వారాహి విజయభేరీ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ "వారాహి నుంచి నీతుల నానికి సవాలు విసురుతున్నా.. బందరుకి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పు. బందరులో అభివృద్ధి ఉందో లేదో గాని ఎక్కడ చూసినా ముదుపులు మాత్రం ఉన్నాయి. బందరు బైపాస్ లో శ్రీ నితీష్ అనే వ్యక్తి రూ. 150 కోట్లతో మాల్ కడితే ఎన్ఓసీ ఇవ్వకుండా ఈ నీతుల నాని అడ్డుపడ్డాడు. ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి మెమోరియల్ కడదామంటే ఎన్ఓసీ ఇవ్వకుండా అడ్డుపడ్డాడు ఈ నీతుల నాని. వారాహి నుంచి మాటిస్తున్నాం మేం అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే మెమోరియల్ కు ఎన్ఓసీ ఇస్తాం. బందరు తమ్మనవారి సత్రం భూమి వెయ్యి గజాలు కబ్జా చేసింది ఎవరు? రంగనాయకస్వామి ఆలయలో గుడిని గుడిలో ఉండే లింగాన్ని కూడా మింగేసి నీతులు చెబుతాడు ఈ నాని.



* నాని పోయి బుల్లి కిట్టు వచ్చాడు

ఇప్పుడు నీతుల నాని పోయి బుల్లి కిట్టు వచ్చాడు. పెద్ద సైకో జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటే పిల్ల సైకో కిట్టు ఇక్కడ తయారయ్యాడు. బందరులో గంజాయి బ్యాచ్ లు, రౌడీలు, గొడవలు, సెటిల్మెంట్ల వ్యవహారం మొత్తం కిట్టూనే చూస్తాడు. చివరికి ఆడబిడ్డలపై అఘాయిత్యం చేసే పరిస్థితికి వచ్చారు. నీతుల నాని ముందు వీటికి సమాధానం చెప్పాలి. మాట్లాడితే నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనారిటీలు అంటారు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన దుర్మార్గుడు, శిరో ముండనం చేసిన వ్యక్తిని ఎమ్మెల్యేగా నిలబెట్టిన వ్యక్తి. ఎనిమిది మందిని సామూహికంగా శిరోముండనం చేసిన వ్యక్తికి శిక్ష పడింది. అతను ఎమ్మెల్యే అభ్యర్థి. జడ్జిలను తిట్టిన కేసులో ఇంటర్ పోల్ వెతుకుతున్న నింధితుల్ని పక్కన పెట్టుకుని తిరిగే పరిస్థితికి వచ్చాడు. రాష్ట్రానికి తీవ్ర గాయం చేసిన వ్యక్తి జగన్. విధ్వంసం, రౌడీయిజం, అవినీతితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. శ్రీ కొల్లు రవీంద్ర మీద మీ శాసనసభ్యుడు పెట్టిన తప్పుడు కేసును మర్చిపోం. ఏదో ఒక రోజున మీకు అదే జరుగుతుంది.

* గంజాయి కావాలా? అభివృద్ధి కావాలా?

ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలవాలి. దాని కోసమే జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిగా మీ ముందుకు వచ్చాం. మీరంతా మా వెంట నడవాలని కోరుతున్నాం. మా స్వార్థం కోసం మేము కూటమి కట్టలేదు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అడ్డంగా దోచుకుంటోంది. మందుబాబుల బలహీనతలను ఆసరాగా తీసుకుని రూ. 60 ఉండే క్వార్టర్ ని రూ. 200 చేశాడు. ఈ డబ్బు జగన్ జేబులోకి పోతోందా? లేదా? ఇంత అవినీతి ప్రభుత్వాన్ని జీవితంలో చూడలేదు. కృష్ణా నది పక్కన ఉన్నా ఇసుక దొరకదు. వెయ్యి రూపాయిలకు దొరికిన ట్రాక్టర్ ఇసుక రూ. 5 వేలు అయ్యింది. ఆ డబ్బు ఎవరి జేబుల్లోకి పోతోంది. మా ప్రభుత్వంలో బందరు పోర్టు పీపీపీ మోడల్ లో పూర్తి చేసే కార్యక్రమం చేశాం. లంచాల కోసం ఆ ప్రాజెక్టు రద్దు చేసి ఈపీసీ అని మొదలు పెట్టాడు. వచ్చే ప్రభుత్వంలో బందరు పోర్టు పూర్తి చేసే బాధ్యత మాది. పరిశ్రమలు తెచ్చే బాధ్యత బాది. జాబు రావాలి అంటే కూటమి రావాలి. గంజాయి రావాలంటే జగన్ రావాలి. గంజాయి కావాలా? అభివృద్ధి కావాలా తేల్చుకోండి. మళ్లీ బందరుకి పూర్వ వైభవం తెచ్చే బాధ్యత మేము తీసుకుంటాం. జగన్ ఓటు అడిగే ముందు మీ చెల్లెళ్లు విసిరే సవాలుకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. బాబాయ్ మీద గొడ్డలి వేటు ఎవరు వేశారో సమాధానం చెప్పి ఓటు అడుగు. ఒకప్పుడు బాబాయ్ గొడ్డలి డ్రామా మన మీదకు నెట్టాడు. కోడి కత్తి డ్రామా ఆడాడు. నిన్న గులక రాయి డ్రామా మొదలు పెట్టాడు. ఎవరో గులకరాయి వేస్తే శ్రీ పవన్ కళ్యాణ్ గారు, నేను హత్యాయత్నం చేశామంట. కరెంటు పోతే మేము బాధ్యులమా? చేతకాకపోతే రాజీనామా చేసి రా.. మీటింగు పెట్టుకో కరెంటు కోత లేకుండా మేము సరఫరా చేస్తాం. రాష్ట్ర అభివృద్ధి కోసం టాప్ టెన్ తో మీ ముందుకు వస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఎన్నికల మేనిఫెస్టో తెచ్చింది. అధికారంలోకి వచ్చాక ఆక్వా రంగానికి విద్యుత్ సబ్సిడి ఇచ్చి ఆదుకుంటాం. 217 జీవో రద్దు చేసి మత్స్యకారులను ఆదుకుంటాం. వలలు, బోట్ల మీద మెరైన సబ్సిడి తెస్తాం. మచిలీపట్నం పోర్టు పూర్తి చేసి బందరుకు పూర్వ వైభవం తెస్తాం. అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసే బాధ్యత మాది.. మమ్మల్ని ఆశీర్వదించే బాధ్యత మీది" అని అన్నారు.

# దుష్ట పాలన అంతమొందించి ధర్మ పాలన తీసుకొద్దాం



* రాష్ట్ర క్షేమం కోసం ఏర్పడిన కూటమిని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలి
* మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అభ్యర్థులకు బీఫాంలు అందించిన శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'ధర్మానికి ప్రతీక శ్రీరాముడు. ఎంతో పవిత్రమైన శ్రీరామ నవమి పర్వదినాన వచ్చే ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేయబోయే జనసేన పార్టీ అభ్యర్థులకు బీ ఫాంలు అందజేయడం ఆనందంగా ఉంద'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. రాష్ట్రానికి మళ్లీ రామ రాజ్యం తీసుకొచ్చేలా పాలన అందిస్తామని అన్నారు. బుధవారం మధ్యాహ్నం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అభ్యర్థులకు బీఫాంలు అందజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతామని అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "2024 సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకమైనవి. ఎన్నో ఒత్తిళ్లు ఎదురైనా ఎదుర్కొని కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం. రాష్ట్రంలో దుష్ట పాలన అంతమై ధర్మమైన పాలన రావాలన్నదే నా ఆకాంక్ష. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే దృఢ సంకల్పంతో ఏర్పడిన కూటమికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు పట్టం కడతారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. వారికి పూర్తి స్థాయిలో జవాబుదారీతనం వహించేలా పాలన ఉంటుందని అన్నారు.

* వందశాతం విజయం సాధించాలి : శ్రీ నాదెండ్ల మనోహర్

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ " రాష్ట్ర భవిష్యత్తు కోసం వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో అన్ని కోణాల నుంచి ఆలోచించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ అభ్యర్థులను ఎంపిక చేశారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి లక్ష్యం మేరకు వందశాతం విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలి. ప్రతి ఒక్కరు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి" అన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 18 ఏప్రిల్ 2024




# ప్రజల ఆశీర్వాదంతో రామరాజ్యం స్థాపిస్తాం



* ఎన్నికల ముందు గులక రాయి డ్రామాతో జగన్ సరికొత్త మోసం
* వైసీపీకి ఓటు వేస్తే మురిగిపోయినట్టే
* రాష్ట్ర ప్రజల గెలుపు కోసమే కూటమి కట్టాం
* తెలుగు ప్రజల వెలుగే మా ధ్యేయం
* పెడన ప్రజాగళం సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు

శతఘ్ని న్యూస్: 'శ్రీ రామ నవమి రోజున గ్రామ గ్రామాన పందిళ్లు వేసి రాములవారి పెళ్లి చేసి అంతా చల్లగా ఉండాలని కోరుకుంటాం. సుపరిపాలన అంటే రామ రాజ్యమే. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలోనూ రామరాజ్యం స్థాపిస్తాం. అది జరగాలి అంటే రాముడు రావణున్ని చంపాడు. మీరు జగనాసురుడ్ని వదిలించుకోవాలి' అని టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నంత కాలం పరదాలు కట్టుకుని తిరిగిన దుర్మార్గుడు జగన్ ఎన్నికల ముందు మళ్లీ కొత్త బిచ్చగాడిలా బయలుదేరాడు. అప్పుడు బాబాయ్ గొడ్డలి పోటు, కోడి కత్తి డ్రామాలతో వచ్చాడు. ఇప్పుడు గులక రాయి డ్రామాతో మోసం చేసేందుకు వస్తున్నాడు. ప్రజలు దీన్ని నమ్మొద్దని కోరారు. బుధవారం సాయంత్రం పెడనలో నిర్వహించిన ప్రజాగళం సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశేష జనవాహినిని ఉద్దేశించి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ప్రసంగిస్తూ "ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆనందంగా లేరు. అందర్నీ నట్టేట ముంచిన వ్యక్తి సైకో జగన్. అన్ని వర్గాలను ముంచాడు. అందుకే ఈ ముఖ్యమంత్రికి "జె" గన్ రెడ్డి సైకో అని పేరు మార్చేశాం. నిన్నటి రోజున వచ్చిన సర్వేలన్నీ ఎన్డీఏ కూటమి గెలుపు ఖాయమని చెప్పాయి.

★ బాదుడే బాదుడు

గత ఎన్నికల ముందు ఊరూరా తిరిగాడు. ఒక్క ఛాన్స్ అన్నాడు. ప్రజలు కరిగిపోయి ఓటు వేస్తే ఐదేళ్లుగా చేసింది బాదుడే బాదుడు.. గుద్దుడే గుద్దుడు. దెబ్బలు తిని అలసిపోయిన జనం ఈ జగనాసురుడిని సాగనంపేందుకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల ముందు గొడ్డలితో బాబాయ్ ని లేపేసి డ్రామా ఆడాడు. ఆ నేరం మా మీద పెట్టాడు. కోడికత్తి డ్రామా ఆడాడు. ఇప్పుడు గులక రాయి డ్రామా ఆడుతున్నాడు. మీటింగ్ పెడితే కరెంటు పోయిందంట. శ్రీ పవన్ కళ్యాణ్ గారు గులకరాయి వేశారు అంట. చంద్రబాబు హత్యాయత్నం చేశాడంట. రేపల్లెలో సోదరిని కాపాడుకునేందుకు వెళ్లిన అమర్నాథ్ గౌడ్ హత్యకు గురైనప్పుడు జగన్ రెడ్డి ఏమయ్యాడు. నా మీద, శ్రీ పపవ్ కళ్యాణ్ గారి మీద దాడి జరిగినప్పుడు ఒక్కసారి అయినా ఖండించాడా..? మేము ఖండించాం. మేము మాట్లాడకపోయినా మా మీద నెపం వేయడానికి ఈ డ్రామాల రాయుడు మీ ముందుకు వచ్చారు. ఎవ్వరూ నమ్మవద్దు. నా మీద, శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద రాళ్లు వేయిస్తాడు. విచిత్రం ఏంటంటే మా మీద వేయించిన రాళ్లు దొరికాయి. ఈ డ్రామాల రాయుడు మీద వేసిన గులక రాయి దొరకలేదు. అదే జగన్మోహన్ రెడ్డి నాటకం.

* రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఎన్డీఏ కూటమిలో చేరండి


పరదాలు కట్టుకుని తిరిగాడు. మద్యం, ఇసుక, భూదందాల రూపంలో వేల కోట్లు దోచేసి అదే డబ్బుతో మిమ్మల్ని కొనాలని చూస్తున్నాడు. మీరు అమ్ముడు పోతారా? మా దగ్గర డబ్బు లేదు. నీతి, నిజాయితీ, మీ జీవితాల్లో వెలుగులు నింపే సామర్థ్యం ఉన్నాయి. మా జెండాలు మూడు అయినా అజెండా ఒక్కటే అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, సంక్షేమం, తెలుగు ప్రజల వెలుగే మా ధ్యేయం. ఈ ముఖ్యమంత్రి శవాలతో మరోసారి వస్తున్నాడు. 2014లో తండ్రిని చంపేశారని వచ్చాడు. 2019లో బాబాయ్ ని చంపేశారని చెప్పి వచ్చాడు. ఇప్పుడు పింఛనర్ల శవాలతో వస్తున్నాడు. మీ సానుభూతి కోసం వస్తున్నాడు. ఇతన్ని చూసి సొంత పార్టీ నాయకులే పారిపోతున్నారు. 30 మంది ఎమ్మెల్యేలు పార్టీ వదిలిపోయారు. ఎంపీలు పోతున్నారు. పదవుల్లో ఉన్న ఎమ్మెల్సీలు రాజీనామా చేసి వస్తున్నారు. గుంటూరు జడ్పీ ఛైర్మన్ రాజీనామా చేసి వచ్చాడు. ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాలనుకునే వ్యక్తులు ఎన్డీఏలో చేరండి.

* మద్యం ముసుగులో మీ రక్తం తాగిన దుర్మార్గుడు

ఐదేళ్ల పాలనలో అహంకారం, లెక్కలేని తనంతో రాష్ట్రాన్ని ధ్వంసం చేశారు. మా పాలనలో పట్టి సీమ ద్వారా కృష్ణా డెల్టాకి నీరిచ్చాం. పోలవరం 72 శాతం పూర్తి చేశాం. మళ్లీ మేము వచ్చి ఉంటే 2020కే పోలవరం పూర్తి అయ్యేది. జగన్ రెడ్డి పోలవరాన్ని గోదావరిలో ముంచేశాడు. సంపద సృష్టితో ఆదాయం పెరగుతుంది. సంక్షేమ కార్యక్రమాలకు అవకాశం దక్కుతుంది. ఒకప్పుడు హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతంలో ఎకరా లక్ష ఉండేది. హైటెక్ సిటీ కట్టాక రూ. 100 కోట్లకు వెళ్లింది. అది సంపద సృష్టించే పద్ధతి. రోడ్డు వేస్తే పరిశ్రమలు వస్తాయి. గిట్టుబాటు ఇస్తే రైతు ఆదాయం పెరుగుతుంది. బందరు పోర్టు, అమరావతి రాజధాని వస్తే పెడన శాటిలైట్ టౌన్ షిప్ గా మారి ఇక్కడే ఉద్యోగాలు వస్తాయి. అది మా కల. ఆలోచన. ఈ ముఖ్యమంత్రి ఏం చేయకుండా సంక్షేమం అని చెబుతాడు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్నాడు. మద్యపాన నిషేధం చేసి ఓటు అడుగుతా అన్నాడు. మన ప్రభుత్వంలో రూ. 60 ఉన్న క్వార్టర్ రూ. 200కి పెంచాడు. మద్యం అమ్మకాల్లో అవినీతికి పాల్పడి మీ రక్తం తాగిన దుర్మార్గుడు జగన్. ఐదేళ్లలో రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లాడు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టాడు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. అందర్నీ బానిసలుగా చేసుకుని భయపెట్టి పని చేయిస్తున్నాడు. మెడ మీద కత్తి పెట్టి అందరి ఆస్తులు రాయించుకుంటున్నాడు. ఇప్పుడు భూ పరిరక్షణ చట్టం తెచ్చాడు. మీ పత్రాలు మీ దగ్గర ఉండవు. జగన్ బటన్ నొక్కితే మీ పేరు, రాత మారిపోతాయి. 20 రోజులు కష్టపడండి. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వస్తుంది. కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు, ప్రాధాన్యత ఇచ్చే బాధ్యత మూడు పార్టీలు తీసుకుంటాం.

* జోగి రమేష్ అరాచకాలు అనంతం

జోగి రమేష్ విషయానికి వస్తే.. మైలవరంలో పుట్టాడు. అక్కడ తంతే పెడన వచ్చాడు. పెడనలో తంతే తిరిగి మైలవరం వెళ్లాడు. మళ్లీ పెడన వచ్చాడు. ఇప్పుడు పెనమలూరు పోయాడు. ఈసారి తంతే సముద్రంలో పడతాడు. నోరు అదుపులో పెట్టుకోకపోతే నీ సైకో కూడా నిన్ను కాపాడలేడు జాగ్రత్త. గులకరాయి పడిందని బాధపడుతున్న ముఖ్యమంత్రి ఇదే జోగిని మా ఇంటి మీదకు కర్రలు, రాళ్లు ఇచ్చి పంపాడు. మీవే ప్రాణాలా? ఇక జోగి అరాచకాలు, భూకబ్జాలు, కమిషన్లు, సెటిల్మెంట్ల మీద సినిమా కూడా తీయొచ్చు. పెడనలో ఉన్న చేనేతలు ఇబ్బందుల్లో ఉన్నారు. అందరికీ న్యాయం చేస్తాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తాం. మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తాం. కలంకారిల కోసం పదెకరాల్లో ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేస్తాం. చేనేత నేస్తం రద్దు కాదు. బీసీ సబ్ ప్లాన్ తీసుకువచ్చి మరింత ఎక్కువ ఇస్తాం. వైసీపీకి 22 ఎంపీలను ఇస్తే బాబాయ్ ని హత్య చేసిన అవినాష్ అరెస్టు ఆపడం మినహా చేసిందేమీ లేదు. మరోసారి వైసీపీకి ఓటు వేస్తే మురిగిపోయినట్టే. కూటమికి 25 ఎంపీలు, 160కి పైగా ఎమ్మెల్యేలు గెలిపించండి. శ్రీ బాలశౌరి గారికి, శ్రీ కృష్ణ ప్రసాద్ కి అఖండ మెజారిటీ రావాలి" అన్నారు.




# శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న ముమ్మారెడ్డి

శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీరాముడు అవతరించిన రోజు, సీతారాముల కల్యాణ మహోత్సవం జరిగిన రోజే శ్రీరామనవమి అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని ప్రేమ కుమార్ అన్నారు. అన్యోన్య దాంపత్యానికి సీతారాములు ఆదర్శనీయులని ప్రేమ కుమార్ తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానము, శ్రీ విశ్వనాథ స్వామి ఆలయ సముదాయము, శ్రీ హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీ రామచంద్ర స్వామి వార్ల ఆలయ త్రాయోవింశతి వార్షిక బ్రహ్మోత్సవల్లో బాగంగా, వసంత నగర్ లో సీతారాముని కళ్యాణంలో ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆలయ అధికారులు ప్రేమ కుమార్ ని శాలువాతో సన్మానించారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమారు నియోజకవర్గంలో వసంత నగర్, 5వ ఫేస్ వినాయక గ్రౌండ్, ఎం.ఐ.జి గ్రౌండ్స్, హెచ్.ఐ.జి గ్రౌండ్స్, కేపీహెచ్బి 1వ ఫేస్ లో తెలంగాణ స్టేట్ స్ట్రీట్ వెండర్ అసోసియేషన్ వారు నిర్వహించిన, మరియు వి.రామారావు నగర్, మోతీనగర్ లలో సీతారాములవారి కళ్యాణములో పూజ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, షణ్ముఖ, రఘు, పులగం సుబ్బు, మధుసూదన్ రెడ్డి, అంజి, సాలాది శంకర్, సత్యసాయి, వీరమహిళలు సత్యా ఎర్ర, అడబాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 18 ఏప్రిల్ 2024







# కూటమి పాలన వస్తుందని తెలిసే జగన్ కు బీపీ



★ ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చేది జనసేన– తెలుగుదేశం– బీజేపీ ప్రభుత్వమే
★ జగన్ భయపడేలా కూటమి అభ్యర్థులకు బలమైన మెజార్టీ ఇవ్వండి
★ 70 మంది సిట్టింగులను మార్చిన జగన్.. నేను నియోజకవర్గం మారడంపై మాట్లాడటం హాస్యాస్పదం
★ వైసీపీ పాలనలో పదిసార్లకు పైగా కరెంటు బిల్లులు పెంచారు
★ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఆంధ్రప్రదేశ్ లోనే అత్యధిక అవకతవకలు
★ అధికారంలోకి రాగానే కలంకారీ కళాకారులు, మత్స్యకారులను ఆదుకుంటాం
★ ఏడాదిలోపు మెగా డీఎస్సీ నిర్వహిస్తాం
★ పెడన ప్రజాగళం సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'ఒక్క ఛాన్స్... ఒక్క ఛాన్స్ అని చెప్పి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడ'ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. జగన్ భయపడేలా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిసే జగన్ కు బీపీ పెరిగిపోతోందని, ఆయన ఈ సారి ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చేది జనసేన– తెలుగుదేశం– బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా ధనం, ప్రకృతి సంపదను లూటీ చేసిన ప్రతి ఒక్కరికీ శిక్షపడేలా చేస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పెడనలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి ఆయన పాల్గొన్నారు. మచిలీపట్నం లోక్ సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వల్లభనేని బాలశౌరి, పెడన శాసనసభ స్థానం నుంచి పోటీ చేస్తున్న శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "భీమవరం నుంచి పిఠాపురం వెళ్లిపోయాను అని జగన్ మాట్లాడాడు. 70 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఎందుకు మార్చాడు..? పెడనలో ఉన్న ఎమ్మెల్యేను మరో నియోజక వర్గానికి ఎందుకు పంపించాల్సి వచ్చిందో జగన్ సమాధానం చెప్పాలి. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడకు జగన్. ఈ ఐదేళ్లలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశావ్.. ఆడబిడ్డలకు రక్షణ లేదు.. రైతులు కన్నీరు కారుస్తున్నారు... నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంతమందిని ఏడిపించిన ఈ దుష్ట ప్రభుత్వాన్ని ప్రజలంతా ఐక్యంగా ఇంటికి పంపించాలి.

*** పేదలను దోచేసి క్లాస్ వార్ అని మాట్లాడతాడు**

జగన్ మాట్లాడితే క్లాస్ వార్ ... క్లాస్ వార్ అని మాట్లాడతాడు. క్లాస్ వార్ అంటే డబ్బున్న వాడు పేదవాడిని దోచేయడం. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట పొట్టకొట్టింది పేదవాడినే. రూ.337 కోట్ల జాతీయ ఉపాధి హామీ నిధులను దారి మళ్లించారు. కేవలం 6.22 కోట్లు మాత్రమే ఉపాధి హామీ పథకం కోసం ఖర్చు చేశారు. దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు ఎక్కువగా జరిగిన రాష్ట్రమని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సాధ్వీ నిరంజన్ గారు పార్లమెంట్ సాక్షిగా వెల్లడించారు. పోలీసుల శ్రమ దోపిడీ చేసిన వ్యక్తి జగన్. టీఏ, డీఏలు ఇవ్వలేదు. సకాలంలో జీతాలు వేయడం లేదు. వారాంతపు సెలవు ఇస్తానని హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయాడు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ. 450 కోట్లు దారి మళ్లించి దోపిడీ చేశారు. 900 చేనేత సంఘాలకు ఒక్కో సంఘానికి రూ.80 లక్షల నుంచి కోటి వరకు రావాల్సిన ఆప్కో నిధులు రాకుండా చేసిన వ్యక్తి జగన్. మత్స్యకారులకు ఉపాధి కల్పించలేకపోగా... వాళ్ల పొట్టకొట్టాలని జీవో నెంబర్ 217 తీసుకొచ్చాడు. ఇలాంటి వ్యక్తి క్లాస్ వార్ గురించి మాట్లాడుతున్నాడు.

*** విద్యుత్ కొనుగోళ్లలో రూ. 27,500 కోట్లు దోచుకున్నారు**

వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో కరెంటు బిల్లులను పదిసార్లు పైగా పెంచారు. రకరకాల ఛార్జీల పేరుతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. శ్రీ చంద్రబాబు నాయుడు గారి హయాంలో యూనిట్ ధర రూ.5 ఉంటే ఇప్పుడు రూ.18కు పెరిగిపోయింది. చంద్రబాబు గారు 20 ఏళ్లకు చేసుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు రద్దు చేయడంతో ఈ దుస్థితి దాపురించింది. చంద్రబాబు గారు అధికారంలో ఉండగా ఒక్కసారి కూడా కరెంటు ఛార్జీలు పెంచలేదు. ఈ రోజు కరెంటు బిల్లులు చూస్తే జేబులకు చిల్లు పడేలా కనిపిస్తున్నాయి. కరెంటు కొనుగోళ్లలోనే దాదాపు రూ. 27,500 కోట్లు అవినీతి జరిగింది.

*** అతని నోరే పెద్ద డ్రైనేజ్**

గత ఏడాది మచిలీపట్నంలో జనవాణి కార్యక్రమం నిర్వహిస్తే... స్థానిక ఎమ్మెల్యే అవినీతిపై అనేక ఫిర్యాదులు వచ్చాయి. కొత్త పాస్ పుస్తకం కావాలంటే రూ. 10 వేలు... చేపల చెరువుకు పర్మిషన్ కు లక్ష... చేపల దాణా షాపు పెట్టుకోవాలంటే రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షలు వసూలు చేస్తున్నారని చెప్పారు. ఈయన ఇంటి ముందు నుంచి ఎవరు వెళ్లిన నమస్కారం పెట్టాలంట.. పెట్టకపోతే గంజాయి కేసులు పెట్టి అరెస్ట్ చేయిస్తాడు. మట్టి మాఫియాపై ఫిర్యాదు చేస్తే చెట్టుకు కట్టి కొట్టాడు. చివరకు చనిపోయిన న్యాయమూర్తి ఆస్తులను ఆయన అనుచరులతో కబ్జా చేయాలని చూశారు. మున్సిపల్ వర్కర్లను ఇబ్బంది పెడుతున్నాడు. ఈ ఐదేళ్ల కాలంలో పెడనలో డ్రైనేజ్ పనులు చేయలేకపోయాడు కానీ ... ఆయన నోరే పెద్ద డ్రైనేజీగా మార్చేశాడు. పెడన నియోజకవర్గంలో దాదాపు 18 వేల మంది కలంకారీ, చేనేత వృత్తి చేసే కార్మికులు ఉన్నారు. ఇటీవల అప్పుల బాధతో పద్మనాభం, నాగలీలావతి అనే దంపతులు వాళ్ల బిడ్డతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డారు. కేవలం అధిక వడ్డీకి తీసుకొచ్చిన రూ. 3 లక్షల అప్పు చెల్లించలేక ఆత్మహత్య చేసుకున్నారు. అప్పుల బాధతో ఏ ఒక్క చేనేత కార్మికుడు చనిపోకూడదన్నదే మా కూటమి లక్ష్యం. వారికి అండగా నిలబడే బాధ్యత తీసుకుంటాం. మల్టీకలర్ ప్రింటింగ్ మెషీన్ల రాకతో సహజ సిద్ధమైన రంగులు అద్దే ఈ కళ కళతప్పింది. కొనుగోలు చేసే వారి సంఖ్య గణనీయంగా పడిపోయింది. కలంకారి వృత్తికి గ్లోబల్ ట్యాగ్ ఉంది. ఇమిటేషన్ ఆపి కలంకారీలను ఆదుకుంటాం. సహజ సిద్ధమైన రంగులు అద్దే ఈ కళకు నీటి ప్రవాహం అవసరం ఉంటుంది. ప్రింటింగ్ పూర్తి చేసిన తర్వాత ఈ వస్త్రాలను నదీ జలాల్లో శుభ్రపరుస్తారు. మొత్తం తయారీలో రెండు సార్లు ప్రవహించే నీటి అవసరం ఉంటుంది. ఈ సందర్భంగా చంద్రబాబు గారి సమక్షంలో మాట ఇస్తున్నాం. ఐదెకరాల విస్తీర్ణంలో రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండేలా కలంకారీ కార్మికులకు ఏర్పాటు చేస్తాం.

*** నీలి విప్లవం తీసుకొస్తాం**

రాష్ట్రంలో దాదాపు 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ప్రతి 35 కిలోమీటర్లకు ఒక జెట్టీ నిర్మిస్తాం. అధికారంలోకి రాగానే 13 జెట్టీలకు పనులు ప్రారంభిస్తాం. మత్స్యకారులు పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోకుండా ఇక్కడే ఉపాధి లభించేలా చూస్తాం. ఎన్డీఏ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉండేలా మ్యానిఫెస్టోలో నీలి విప్లవం అని చెప్పింది. మత్స్యకారులకు జెట్టీల నిర్మాణం, మత్స్య సంపద పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. దానిని ఇక్కడ బలంగా అమలు చేసి మత్స్యకారులకు అండగా ఉంటాం. మహిళలు తమ కాళ్లు మీద వాళ్లు నిలబడేలా చర్యలు తీసుకుంటాం. రైతాంగం కన్నీరు పెట్టకుండా చూసుకునే బాధ్యత తీసుకుంటాం. శ్రీరామనవమి పర్వదినం కావడంతో ఈ రోజు మా పార్టీ అభ్యర్థులకు బీఫాంలు ఇచ్చాం. వాళ్లతో ప్రమాణం చేయించాను, రాష్ట్ర భవిష్యత్తు కోసం బలంగా పనిచేసేలా కృషి చేస్తామని మాటిచ్చారు. మేము రాష్ట్రాన్ని గుండెల్లో పెట్టుకుంటాం. మా అభ్యర్థులను గెలిపించండి. జగన్ భయపడేంత బలమైన మెజారిటీతో గెలిపించండి. కుల వివక్ష తీసుకొచ్చి మాలో మేము కొట్టుకోవాలని జగన్ కోరుకుంటున్నాడు. అందుకే చంద్రబాబు గారిని, నన్ను మా సామాజికవర్గం వ్యక్తులతో తిట్టిస్తాడు. ఆయన ఎన్ని కుయుక్తులు పన్నినా ఆయన ఆశ నెరవేరదు. మీరు తిట్టే కొద్దీ మేము బలపడతాం తప్ప బలహీన పడం.

*** జగన్ పచ్చి అబద్ధాలు చెబుతాడు**

అధికారంలోకి రాగానే మద్యపానాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్... సారా వ్యాపారిగా మారిపోయాడు. రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా పారిస్తున్నాడు. ఈ కల్తీ మద్యం తాగినవారిలో అనేక మంది అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. మద్యం వ్యాపారంలో జగన్ రూ. 40 వేల కోట్లు సంపాదించాడు. ఆ డబ్బుతోనే ఓట్లు కొనడానికి ప్రయత్నిస్తున్నాడు. కల్తీ మద్యంతో ఆడపడుచుల పసుపుకుంకుమను దూరం చేస్తున్న ఇలాంటి వ్యక్తిని తన్నితరిమేయండి. జగన్ చెప్పినట్లు మద్యపాన నిషేధం మన రాష్ట్రంలో అమలు చేయడం సాధారణ విషయం కాదు. ఎన్టీఆర్ గారు ప్రయత్నించినా చేయలేకపోయారు. మన రాష్ట్రానికి ఒడిశా, ఛత్తీస్ గఢ్, తమిళనాడు, తెలంగాణ, యానాం సరిహద్దులుగా ఉన్నాయి. మనం ప్రయత్నించినా అక్కడ నుంచి వచ్చేస్తాయి. మద్యం ఆదాయంలో లాభం చూసుకోకుండా, నాణ్యమైన మద్యం ఇవ్వడం, మహిళలు వద్దు అన్న చోట మద్యం దుకాణాలు లేకుండా చూడటం విధానంగా ముందుకు వెళ్తాం.

*** నిండు మనసుతో ఆశీర్వదించండి**

కృష్ణా జిల్లాలో 56 ఫ్లోరైడ్ ప్రాంతాలు ఉన్నాయి. 40 లక్షల ఇళ్లకు మంచినీటి సౌకర్యం లేదు. జిల్లాలో చర్మ, కిడ్నీ వ్యాధిగ్రస్థులు పెరిగిపోయారు. ముఖ్యంగా ఎ.కొండూరు, మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ, కృత్తివెన్ను, నందిగామ, మైలవరం వంటి ప్రాంతాల్లో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తాం. ఇసుక మాఫియా చేసిన గుంతల్లో పడి ఈ జిల్లాలో దాదాపు 76 మంది మృత్యువాత పడ్డారు. జగన్ ఇంటిపక్కన కూడా అక్రమ ఇసుక రీచ్ ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇసుకను అడ్డగోలుగా దోచుకున్న వారిని శిక్షిస్తాం. సీపీఎస్ రద్దుకు ఏడాదిలోపు పరిష్కార మార్గం కనిపెడతాం. ఏడాదిలోపు మెగా డీఎస్సీ నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ఉద్యోగులు, రైతులు, ఆడబిడ్డలు కన్నీళ్లు పెట్టకూడదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు పడేలా చూస్తాం. రైతులు సంతోషంగా ఉండాలనే కూటమి లోని మూడు పార్టీలు త్యాగాలు చేసి ప్రజల ముందుకు వచ్చాం. నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను'' అన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 18 ఏప్రిల్ 2024





## జనసేనలో చేరిన సీనియర్ వైసీపీ నాయకుడు చెల్లారెడ్డి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం సీనియర్ వైసీపీ నాయకుడు మేడపాటి చెల్లారెడ్డి ఉమ్మడి పార్టీ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన కండువా కప్పుకున్నారు. మంగళవారం ఆయన స్వగృహం నుంచి వీకర్స్ కాలనీ ఘంటసాల బొమ్మ వరకు ర్యాలీగా వచ్చి ప్రజలందరూ బొలిశెట్టి శ్రీనివాస్ కు మద్దతు పలకాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పార్టీ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేసిన వారంతా ఇక్కడి అవినీతి పాలనకు, స్థానిక నాయకుని మాముళ్ల వసూళ్లకు బాధితులయ్యారని అందుకే అందరూ ఏకతాటిపై జనసేన పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఐదు వార్డులను ప్రభావితం చేయగల నాయకుడు మేడపాటి చెల్లారెడ్డి అని తాను ప్రత్యక్ష రాజకీయాల్లో వార్డులలో తమ అభ్యర్థులను గెలిపించుకుంటూ వార్డుల అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తారన్నారు. ముక్కు సూటిగా మాట్లాడిన అవినీతికి ఆమడ దూరంగా ఉండే చెల్లారెడ్డి జనసేన పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. సీనియర్ నాయకులు తోట గోపి మాట్లాడుతూ చల్లారెడ్డి లాంటి నాయకులు వైసీపీలో వీడి స్వాగతించవలసిన విషయం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ కొట్టు సత్యనారాయణకు మాటకటువు అంటూ వ్యాఖ్యానించడం ఇక్కడి నేత క్రింది స్థాయి నాయకులను మాట్లాడే తీరు అర్థం అవుతుంది అన్నారు.. తాడేపల్లిగూడెం నియోజకవర్గం చరిత్రలో ఈలి ఆంజనేయులు గారి మెజారిటీ కంటే బొలిశెట్టి శ్రీనివాస్ మెజారిటీ అధికంగా రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేడపాటి చెల్లారెడ్డి, పైబోయిన రఘు, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, పసలు అచ్చుతం, మైలవరపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలోని బడేటి క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన మెగా అభిమానుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, మాజీ ఊడ చైర్మెన్ టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాం.

## వీరఘట్టం పట్టణంలో ఎలక్షన్ కాంపెయిన్ కార్యాచరణ సమావేశం



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం: వీరఘట్టం పట్టణం, జామి వారి సైట్ లో టీడీపీ పట్టణ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కుటుంబ సాధికార సారథులతో ఎలక్షన్ కాంపెయిన్ పై కార్యాచరణ చేయడం జరిగింది. తమ తమ బూత్ పరిధి వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్లి గాజు గ్లాస్ గుర్తు తీసుకోని వెళ్లి ఉమ్మడి కూటమి జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గారి అత్యధిక మెజారిటీ తో గెలిపించే విదంగా పని చెయ్యాలని కే ఎస్ ఎస్ లనూ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బల్ల హరి బాబు, కర్రీ అప్పన్న, రాయిపల్లి రత్నాకర్, కోట అప్పడు, పప్పల మహేష్, తూముల రమేష్, నత్తల రత్న కుమార్, మారుబిల్లి ముఖలింగం, కిక్కర అప్పల నాయుడు, రామకృష్ణ, రామ రావు, ఐటీడీపీ జలుమూరు ప్రవీణ్ 13 మంది బూత్ ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు వీరఘట్టం మండల జనసేన నాయకులు మత్స పుండరికం, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి జనసేన జానీ, టౌన్ జనసేన నాయుకులు సరిపల్లి అచ్చుత్, పండు, సొండి సుమన్, పవన్ సాయి, చరణ్ జన సైనికులు బీజేపీ నాయకులు వెంకట నాయుడు, పొట్నూరు కోటీ మరియు ఎన్.డి.ఏ కూటమి టీడీపీ జనసేన బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైనుకులు వీరమహిళలు పాల్గొనడం జరిగింది.

## నంద్యాలలో శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: నంద్యాల పట్టణంలోని కోటవీధి 4 వార్డులో జనసేన నాయకులు గురు, ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా 4 వార్డు ప్రజలకు, భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్, విశ్వహిందూ పరిషత్ యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి, బజరంగ్ దళ్ సందీప్ పోలేపల్లి హాజరైనారు.

## జనసేనలో చేరిన కర్రి సత్యనారాయణ, నారపు రెడ్డి దొరబాబు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం నందు నిమ్మకాయల యూత్ కర్రి సత్యనారాయణ మరియు వారి అనుచరులు అప్పారావుపేట మాజీ ఉపసర్పంచ్ నారపు రెడ్డి దొరబాబు మరియు వారి అనుచరులను జనసేన – తెలుగుదేశం – భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ చేతులు మీదగా జనసేన కండువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు.



## పానకం పంపిణీ చేసిన ముస్లిం సోదరులు




శతఘ్ని న్యూస్: అమలాపురం: శ్రీరామనవమి సందర్భంగా అమలాపురం చెందిన ముస్లిం సోదరులు పానకం పంపిణీ నిర్వహించి ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు, జనసేన సీనియర్ నాయకులు లింగోలు పండు, జనుపల్లి ఎంపీటీసీ పోలిశెట్టి చిన్న, నల్లా వెంకటేశ్వరరావు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, జనసేన డాక్టర్ సెల్ కార్యదర్శి నాగమనస, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రుద్రంపల్లి గ్రామంలో జనసేన పార్టీలోకి భారీ చేరికలు




శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం, కుందుర్పి మండలం, రుద్రంపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ & జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసయ్య సమక్షంలో మరియు కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ & కంబదూరు మండల ఉపాధ్యక్షులు వెంకటేష్–వీరమహిళ శ్రావణి ఆధ్వర్యంలో 28 కుటుంబాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. వీరందరికీ పార్టీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ 28 కుటుంబాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు అందరూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి, జనసేన పార్టీలోకి జాయిన్ అవడం జరిగింది. పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, సిద్ధాంతాలు, జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాం అని తెలియజేశారు. ఈ జాయినింగ్ కార్యక్రమంలో కళ్యాణదుర్గం జనసేన ముఖ్య నాయకులు గంగరాజు, కళ్యాణదుర్గం మండల ప్రధాన కార్యదర్శులు కార్తీక్, అనిల్ పాల్యం, సుధాకర్, కుందుర్పి మండలం జనసేన పార్టీ నుండి ఉపాధ్యక్షులు గంగాధర, ప్రసన్న, సంయుక్త కార్యదర్శులు ఇంద్రసేన, ప్రధాన కార్యదర్శులు చౌడప్ప, శరణప్ప, నియోజకవర్గ జనసేన పార్టీ మీడియా ఇంచార్జ్ రాయుడు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 18 ఏప్రిల్ 2024







## శ్రీ సీతారాముల జీవితచరిత్ర ఆదర్శనీయం, ఆచరణీయం!



శతఘ్ని న్యూస్: పిఠాపురం: శ్రీరామనవమి {సీతరాముల కళ్యాణం} సందర్భంగా గొల్లప్రోలుమండలం దుర్గాడ గ్రామంలో కొత్తపేట రామాలయం శ్రీ సీతారామాంజనేయ ఆలయకమిటీ వారి ఆహ్వానం మేరకు జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి, పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసు హజరై సీతారాములకళ్యాణ మహోత్సవంలో పాల్గొని సీతారాములను దర్శించుకుని పూజాదికాది కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం శ్రీరామనవమి {సీతారాములకళ్యాణ మహోత్సవం} సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ హిందుమత చరిత్రలో ఆదర్శనీయులైన దంపతుల శ్రీ సీతారాముల ఘనచరిత్ర ప్రతి ఒక్కరికి ఆదర్శనీయంగా ఉంటుంది.కాబట్టే కొన్ని వందల సంవత్సరాల క్రితం జరిగిన శ్రీరాముని చరిత్రను ఆదర్శంగా తీసుకుని నేటికి ప్రతి సంవత్సరం ప్రపంచంలో, భారతదేశంలో గల ప్రతి వీధిలోని, కూడళ్ళులలో గల రామాలయాల వద్ద బహిరంగంగా కులమతాలకు అతీతంగా, ఆదర్శంగా సీతారాములు కళ్యాణం జరుగుతుంది. నేటి ఆధునిక ప్రపంచంలో భారతదేశంలో అందరం కూడా తమ తమ జీవితాల్లో ఎంతో ఒత్తిడితో జీవిస్తున్నాం.మనం సీతారాములని ఆదర్శంగా తీసుకుని రాముని యొక్క క్రమబద్ధత, సీతాదేవి యొక్క నిబద్ధత ప్రతి స్త్రీ, పురుషులు ఆదర్శంగా తీసుకుని సమాజంలో జీవిస్తే నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను కొంతవరకు నిరోధించవచ్చు. రామాయణంలో మన వ్యక్తిగత జీవితాల్లో త్యాగశీలత, స్నేహం, ఆదర్శవంతమైన దాంపత్యజీవితం ఎలా ఉండాలనేది రాముడిని చూసి నేర్చుకోవచ్చు. స్త్రీలు అణుకుతో మెలకువతో ఎక్కడ ఎలా ఇతరుల వద్ద ఎలా మెలగాలి అనేది సీతాదేవిని చూసి నేర్చుకోవచ్చు. అన్న ముందు తమ్ముడు ఆదర్శవంతంగా ఎలా ఉండొచ్చు అనేది లక్ష్మణుడి నుంచి నేర్చుకోవచ్చు. ఒక స్నేహితుని వద్ద త్యాగాలు చేస్తూ నమ్మి ఎలా ఉండొచ్చు అనేది ఆంజనేయస్వామిని చూసి నేర్చుకోవచ్చు. అదేవిధంగా ఒక చెల్లెలు ఎలా ఉండకూడదు అనేది సూర్పణకను చూసి నేర్చుకోవచ్చు. ఒక శత్రువు ఎలా ఉండకూడదు అనేది రావణున్ని చూసి నేర్చుకోవచ్చు. కాబట్టి ఈరోజు సీతరాముల కళ్యాణం {శ్రీరామనవమి} ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే మన పూర్వీకులు భారతదేశం నందు గల రామాలయాల వద్ద ఆరుబయట బహిరంగంగా కుల, మతాలకతీతంగా సీతారాముల వివాహమహోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్న సంప్రదాయం ప్రకారం ఈరోజు దేశం నలుమూలల ఘనంగా శ్రీ సీతరాముల కళ్యాణ మహోత్సవాలను జరుపుకుంటున్నారు. శ్రీరామనవమి సందర్భంగా హిందూ బంధువులందరికి నాహృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని హిందువుబంధువులకు తెలియజేశారు. దుర్గాడ సీతరాముల కళ్యాణ కార్యక్రమంలో కొన్నెంపూడి ఆంజనేయులు{మాస్టారు}, బుద్ధరాజు సుబ్బరాజు, కొటికలపూడి వెంకట రామచంద్రరావు మేడిబోయిన సత్యనారాయణ, జ్యోతుల సీతారాంబాబు, బుద్ధరాజు రాము, మేడిబోయిన నాగేశ్వరరావు, మాగాపు లోవరాజు, ఆకుల నాగేశ్వరరావు, వెలుగుల అబ్బు, రావుల తాతారావు, జీలకర్ర కృష్ణ, కురు వెంకటేశ్వరరావు, సాధనాల చంటిరాము, మేడిబోయిన నాగేశ్వరరావు, యర్రంశెట్టి రాంప్రసాద్, కాపారపు సత్యనారాయణ, కుక్కులూరి బాజ్జి, బండిరాంబాబు, సింగులూరి సత్యనారాయణ, కొటికలపూడి సత్యనారాయణ, శాఖ సురేష్, కీర్తి చిన్నా, జ్యోతుల శివ, జీలకర్ర బాను, నేమాల కన్నయ్య, నాగబొయిన వీరబాబు తదితరులు ఉన్నారు.

## కక్కె కేశన్న భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ శివయ్య



శతఘ్ని న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, చుక్కావారిపల్లె గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన ఐరాల మండల జనసేన పార్టీ అధ్యక్షులు కక్కె పురుషోత్తం తండ్రి గారైన కక్కె కేశన్న భౌతికకాయంను ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల పార్టీ అధ్యక్షులు గిరిధర్ బాబు, ఐరాల మండలం క్లస్టర్ ఇంచార్జ్ మురళి, పార్లమెంటు కార్యదర్శి దేవాజీ, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు లతా బాబునాయుడు, నాంపల్లి సర్పంచ్ స్వర్ణ, కాణిపాకం మాజీ సర్పంచ్ మాధుసూదన్ రావు, పూల ప్రభాకర్, ముని రాజా, సానే రమేష్, వేదగిరివారిపల్లె సర్పంచ్ ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి వాసు రాయల్, మాజీ వార్డు సభ్యులు జి చంద్రమౌళి మరియు బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు వై దామోదరం గోపాల్ వారి పల్లి ఓబులవారిపల్లి గ్రామ పెద్ద బాలకృష్ణ బాలకృష్ణ మరియు జనసేన యువనాయకులు కిషోర్ చెల్లె హరిప్రసాద్, చెల్లె శివ రాయల్, పద్మనాభం జయచంద్ర మరియు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్ద పల్లవ పాలెం గ్రామంలో మన కోసం మన నాయకర్




శతఘ్ని న్యూస్: నరసాపురం:మొగల్తూరు టౌన్ పెద్ద పల్లవ పాలెం గ్రామంలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ విజయం కోసం నాయకర్ సతీమణి సునీత మరియు నాయకర్ అమ్మాయి శ్రేయ మరియు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు. ఈ కార్యక్రమంలో కొల్లాటి గోపికృష్ణ, వాటాల కృష్ణ మూర్తి, కొప్పడి నాగరాజు, వాటాల దుర్గరాజు, గుబ్బల నాగరాజు, జక్కం శ్రీమన్నారాయణ, లక్కు బాబీ, ముక్కుగిరి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, అందే కొండ, అందే దొరబాబు, నల్లం సురేష్, గజ్జరపు ఫణి, నక్కా శేఖర్, చెన్నూ మణిఖంట, కత్తిమండ ముత్యలరావు, పంపన భగవాన్, పొన్నపల్లి శివ, మెండు రాజేష్, గుబ్బల చిన నాగరాజు, ముక్కు పుల్లయ్య, గురుజు శ్రీనివాసు, దేశింశెట్టి శ్రీను, దొంగ స్వామి, మీనాక్షి, గుదాల చింతన్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 19న అయితా బత్తుల ఆనందరావు నామినేషన్



శతఘ్ని న్యూస్: కోనసీమజిల్లా: అమలాపురం అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరుపున ఎమ్మెల్యే తెలుగుదేశం అభ్యర్థిగా అయితా బత్తుల ఆనందరావు 19వ తేదీ శుక్రవారం ఉదయం 10- 59 గంటలకు నామినేషనువేయానున్నారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు మెట్ల రమణబాబు వారి ఇంటివద్ద నుండి ఆర్.డి.ఓ, కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి నామినేషన్ వేయనున్నారు.

## అవకాశమివ్వండి- అభివృద్ధి చేసి చూపిస్తా

శతఘ్ని న్యూస్: పాలకొండ: నాకు ఒక్కసారి అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తానని, మండలంలోని వలసలు నివారణకు ప్రత్యేక ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేస్తానని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండలం బిల్లుమడ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటా చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు, వృద్దులు, యువత తాము ముందే నిర్ణయం తీసుకున్నామని కూటమి గెలిస్తే.. ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, అందుకే గాజు గ్లాసుకు ఓటు వేస్తామని చెప్పడంతో జయకృష్ణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈయన వెంట జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనరు నిమ్మల ఇబ్రం, భామిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోగాపురపు రవినాయుడు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మెడిబోయిన జగదీశ్, టీడీపీ మాజీ ఎంపీపీ భూపతి ఆనంద రావు, భామిని మండల జనసేన పార్టీ అధ్యక్షులు రంకు కిరణ్, స్థానిక నాయుకులు భూష సూర్యారావు, బర్రి కాశిరావు, బి ప్రసాద్, కాంతారావు, రామరాజు, మరియు జనసేన, తెలుగుదేశం, బిజేపీ నాయకులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 18 ఏప్రిల్ 2024




## శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న శ్రీమతి బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో పలు చోట్ల ఉన్న రాముల వారి ఆలయాలను సందర్శించి శ్రీరాముల వారిని దర్శించుకున్న జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో– ఆర్డినేటర్ శ్రీమతి "బత్తుల వెంకటలక్ష్మి", జనసేన–తెలుగుదేశం–బిజెపి పార్టీల సీనియర్ నాయకులు పాల్గొన్నారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది, తర తరాలకు ఆదర్శనీయమైనది... సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని, ఆ దివ్యమూర్తులను ప్రార్థిస్తూ... జనసేన – తెలుగుదేశం – బీజేపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జనసైనికులకు, వీరమహిళలకు, ప్రజలందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామనవమి సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం




శతఘ్ని న్యూస్: ఎమ్మిగనూరు: మెగా ఫాన్స్ ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ రా మ న వ మి సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి గుడి నందు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని, ప్రతి సంవత్సరం ఇలా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం తమకు ఎంతో ఆనందం అనే రాబోయే సంవత్సరాలు కూడా శ్రీరామనవమి పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమం మరెన్నో చేపడతామని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిపై రాముల వారి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ వెంకటేష్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న అడబాల తాతకాపు



శతఘ్ని న్యూస్: పి. గన్నవరం: మామిడికుదురు మండలం, లూటుకుర్రు గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల వారి దర్శనం చేసుకున్న గ్రామ సర్పంచ్, పి. గన్నవరం నియోజకవర్గ సర్పంచులు సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు.




## శ్రీరామనవమి మహోత్సవంలో పాల్గొన్న డా. పిల్లా శ్రీధర్







శతఘ్ని న్యూస్: పిఠాపురం: శ్రీరామనవమి సందర్భంగా పిఠాపురం మండలం, కందరాడ గ్రామంలో జరిగిన శ్రీరామనవమి మహోత్సవంలో పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ పాల్గొన్నారు. శ్రీరాముని సీతమ్మవారిని డాక్టర్ పిల్లా శ్రీధర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పిల్లా శ్రీధర్ పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లా శివశంకర్, పిల్లా ముత్యాల రావు, పిల్లా వెంకటరమణ, సైతన ఆనంద్, పిల్లా వీర నాగేశ్వరరావు, పోతు నారాయణరావు, పిల్లా సూరిబాబు మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ నిర్ణయమే కాపులకు శిరోధార్యం

శతఘ్ని న్యూస్: గుంటూరు: రాష్ట్ర శ్రేయస్సు కోసం, రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీసుకునే ఎటువంటి నిర్ణయమైనా కాపులకు శిరోధార్యమని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవిని కాపు నేతలు, వీరమహిళలు కలిసి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక, రాక్షస పాలన నుంచి ప్రజల్ని రక్షించేందుకు పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా కాపులు ముందుకు సాగుతున్నారని తెలిపారు. పవన్ కల్యాణ్ త్యాగనిరతిని దళిత, ముస్లిం, బీసీ వర్గాలతో పాటూ కాపులు అర్థం చేసుకోవటం ఎంతో హర్షణీయమన్నారు. పవన్ కల్యాణ్ లాంటి పోరాటాయోధుడు, దేశభక్తుడు తమ జాతిలో పుట్టడం గర్వకారణమని కాపు జాతి యావత్తు చెప్పుకుంటుందన్నారు. పవన్ కల్యాణ్ పిలుపుమేరకు సమాజంలోని దళిత, ముస్లిం, బీసీలను కలుపుకొని వారికి ప్రాధాన్యతనిస్తూ కాపులు పెద్దన్న పాత్ర పోషించటం ఎంతో ముదావహం అన్నారు. కాపులంతా కూటమి అభ్యర్థుల వెంటే ఉన్నారన్నారు. కాపుల్లో చీలిక తీసుకురావాలని, వారిని ప్రలోభాలకు గురిచేయాలని కొందరు ప్రయత్నాలు చేయటం వృధా ప్రయాస అంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గల్లా మాధవి విజయాన్ని ఆపే శక్తి ఎవరికి లేదని ఆళ్ళ హరి అన్నారు. కూటమి అభ్యర్థి గల్లా మాధవి మాట్లాడుతూ పొత్తు ధర్మంలో భాగంగా జనసైనికులు, వీరమహిళలు, కాపు సోదరులు అందరూ తనకు అండగా నిలవడం ఎంతో సంతోషకరమన్నారు. కాపులు ఆత్మగౌరవానికి, ఆత్మాభిమానానికి ప్రతీకలని కొనియాడారు. రాష్ట్రంలో కాపులందరూ పవన్ కల్యాణ్ వెంటే నడుస్తున్నారని వారిలో ఎక్కడా భేదాభిప్రాయాలు లేవన్నారు. ప్రచారంలో భాగంగా తాను ఎక్కడికి వెళ్లినా జనసైనికులు, వీరమహిళలు చూపిస్తున్న ఆదరణను తన జీవితంలో ఎప్పటికీ మరచిపోలేనన్నారు. జనసేన, కాపుల సంపూర్ణ మద్దతుతో తాను భారీ మెజారిటీ సాధిస్తానని గల్లా మాధవి అన్నారు. తొలుత గల్లా మాధవికి శ్రీకృష్ణ దేవరాయల చిత్రపటాన్ని వీరమహిళలు అందచేశారు. కార్యక్రమంలో జనసేన నగర ఉపాధ్యక్షురాలు కటకంశెట్టి విజయలక్ష్మి, హరి సుందరి, శిరీష, కాపు నేత దేగల వెంకటేశ్వర్లు, రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, సయ్యద్ షర్ఫుద్దీన్, గుర్రాల ఉమ, దాసరి వెంకటేశ్వరరావు, దళవాయు కిషోర్, లక్ష్మణ్, పవన్ వెంకి, లక్ష్మిశెట్టి నాని, పసుపులేటి నరసింహరావు, నందూరి స్వామి, అడపా చైతన్య గిరి, అడపా బాలకృష్ణ, స్టూడియో బాలాజీ, వడ్డె సుబ్బారావు, కలవల సత్యనారాయణ, తాడికొండ శ్రీను, పుల్లంసెట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

